ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -15 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 27 ఏప్రిల్ 2025

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

## మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

**శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం గ్రామంలో చంద్రబాబు పర్యటన**
**మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న వైనం**





ఏపీలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మత్స్యకారులకు వేట విరామ కాలంలో అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గతంలో రూ.10 వేలుగా ఉన్న ఈ సహాయాన్ని రూ. 20 వేలకు పెంచామని, ఈ పథకం కింద నేడు 1,29,178 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 258.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.మిగతాది 2లో...

# సరిహద్దుల్లో టెన్షన్..

- దాక్కోవడానికి బంకర్లను సిద్ధం చేసుకుంటున్న ప్రజలు
- పహల్గామ్ ఉగ్రదాడితో భారత్-పాక్ సరిహద్దుల్లో పెరిగిన ఉద్రిక్తత
- బంకర్లను శుభ్రం చేసుకుంటున్న సరిహద్దు ప్రజలు
- పంట కోతలు త్వరగా ముగించి, భద్రతకు ఏర్పాట్లు
- ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి



పహల్గామ్ ఉగ్రదాడి ఘటన భారత్-పాకిస్థాన్ సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకోవడంతో, సరిహద్దు ప్రజలు భయాందోళనలతో బిక్కుబిక్కుమంటున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయంతో తమను తాము రక్షించుకునేందుకు ప్రభుత్వ నిర్మిత బంకర్లలో తలదాచుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2021లో ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొంతకాలం ప్రశాంతంగా గడిచిందని,మిగతాది 2లో...

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో
# సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్టు

- ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో సిట్ దూకుడు
- విజయవాడలో ఏసీబీ కోర్టులో హాజరు
- మే 6 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించిన న్యాయమూర్తి

ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఆరో నిందితుడిగా (ఏ6) ఉన్న శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు మిగతాది 2లో...



## 15వ ఆర్థిక సంఘం
# నిధుల విడుదల

- 1121.20 కోట్ల నిధులు జమ
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో రూ. 1121.20 కోట్ల నిధులు జమ

ఏపీలోని కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో రూ. 1121.20 కోట్ల నిధులు జమయ్యాయి. ఇందులో 70 శాతం గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్‌లకు 20 శాతం, జిల్లా పరిషత్‌లకు 10 శాతం చొప్పున నిధులను కేటాయించనున్నారు. జనాభా ప్రాతిపదికన ఆయా గ్రామ పంచాయతీల బ్యాంక్ ఖాతాలకు ఆర్థిక శాఖ అనుమతితో పంచాయతీ రాజ్ శాఖ నిధులను జమ చేయనుంది.

## చంద్రబాబు అప్పుడూ..
# ఇప్పుడూ విలనే

అనవసరంగా హీరోగా చూపిస్తున్నారు
ఏడాది పాలనలో ఒక్క హామీ నెరవేర్చలే
మాజీమంత్రి అంబటి రాంబాంబు విమర్శలు


2లో

# అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

## వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు

- గతంలో తనను 16 నెలుల జైల్లో ఉంచారని వెల్లడి
- ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
- ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం

**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మిగతాది 2లో...



# దేశంలో ప్రతిపక్షాన్ని అణచివేసే రాజకీయాలు



- భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- ప్రతిపక్షాన్ని అణచివేసే దూకుడు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపణ
- కొన్నేళ్ల క్రితం కాంగ్రెస్ పూర్తిగా ఒంటరిగా, చిక్కుకుపోయినట్లు భావించామని వెల్లడి
- భారత్ జోడో యాత్ర ద్వారా పాఠాలు నేర్చుకున్నా
- కోపం, భయం, ద్వేషంపై ప్రత్యర్థుల గుత్తాధిపత్యం ఉందని వ్యాఖ్య

2లో

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..
# 38 మంది నక్సలైట్లు మృతి?

బీజాపూర్ **ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
%తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలుమిగతాది 2లో...



# సామాజిక న్యాయం పారదర్శక పాలన

- రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు
- యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు
- మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం
- విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత
- భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


2లో

# అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు.పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విజయవాడకు తరలించి, నేడు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, శ్రీధర్‌రెడ్డికి మే 6 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి జరిగిన కుట్రలో శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారం చేపట్టిన తర్వాత, కొత్త మద్యం విధానం పేరుతో నెలనెలా రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు అక్రమంగా ముడుపులు వసూలు చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ కుట్రలో భాగంగా జరిగిన కీలక సమావేశాల్లో శ్రీధర్‌రెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమావేశాల్లో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, నాటి ప్రభుత్వ ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, అదే సంస్థ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్ వంటి వారు కూడా పాల్గొన్నట్లు కేసు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సిట్ అధికారులు శ్రీధర్‌రెడ్డిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

# సరిహద్దుల్లో టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడితో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయని స్థానికులు వాపోతున్నారు. గతంలో తరచూ వినిపించే 'కాల్పుల విరమణ' హెచ్చరికలు మళ్లీ మొదలయ్యాయని వారు చెబుతున్నారు.సరిహద్దుల నుంచి ఊహించని విధంగా కాల్పులు లేదా షెల్లింగ్ జరిగితే తలదాచుకునేందుకు వీలుగా, కొన్నేళ్లుగా ప్రభుత్వం నిర్మించిన బంకర్లను శుభ్రపరిచి సిద్ధంగా ఉంచుకుంటున్నారు. "ఉద్రిక్తతల నడుమ బతుకుతున్నాం. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మమ్మల్ని మేము రక్షించుకోవడానికే ఈ బంకర్లను సిద్ధం చేసుకుంటున్నాం. పహల్గామ్ లాంటి దాడులను సహించబోం. ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఓ గ్రామ మాజీ సర్పంచ్ బల్బీర్ కౌర్ తెలిపారు.ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో గోధుమ పంట కోతలు జరుగుతున్నాయి. పురుషులు పంట పనుల్లో నిమగ్నమవ్వగా, మహిళలు బంకర్లను శుభ్రం చేసి, నివాసయోగ్యంగా మార్చే పనుల్లో నిమగ్నమయ్యారు. "మేం ఆయుధాలు లేని సైనికులం. శత్రువులను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధమే. ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి" అని సరిహద్దు వాసులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎటువంటి చర్యలకైనా తాము కట్టుబడి ఉంటామని వారు స్పష్టం చేస్తున్నారు.

సరిహద్దు ప్రజల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం 2017లోనే పలు జిల్లాల్లో సుమారు 14,460 బంకర్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత మరో 4 వేల బంకర్ల ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకుంది. ఈ బంకర్లే ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ కవచాలుగా నిలుస్తున్నాయి.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్‌టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, కర్రెగుట్టల కూంబింగ్ కొనసాగుతున్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టుల ఇంచార్జ్ పేరిట లేఖ ఒకటి విడుదలైంది. ఆ లేఖలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని, తాము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు విజ్ఞప్తి చేశారు.

## సామాజిక న్యాయం, పారదర్శక పాలన

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.

దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు.

# దేశంలో ప్రతిపక్షాన్ని అణచివేసే రాజకీయాలు

## భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

రాజకీయాల్లో తమ ప్రత్యర్థులు కోపం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, ఆ విషయాల్లో వారితో తమ పార్టీ పోటీ పడలేకపోతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తాను నిన్ననే రావాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని, అందుకు క్షమించాలని కోరారు.




దేశంలో ప్రస్తుతం ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, అణచివేసే దూకుడు రాజకీయాలు కొనసాగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొన్నేళ్ల క్రితం తమ పార్టీ పూర్తిగా ఒంటరిగా, రాజకీయంగా చిక్కుకుపోయినట్లు భావించామని ఆయన వెల్లడించారు. తమకు అందుబాటులో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు.

ఈ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనే తమ పార్టీ చరిత్రను గుర్తుచేసుకుని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర (భారత్ జోడో యాత్ర) చేయాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు. తాను కశ్మీర్‌లో యాత్రను ముగించినట్లు గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ద్వారా తాను ముఖ్యంగా రెండు విషయాలు నేర్చుకున్నానని ఆయన వెల్లడించారు."ప్రపంచవ్యాప్తంగా మా ప్రత్యర్థులు కోపం, భయం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఆ విషయంలో వారితో పోటీ పడటం మా వల్ల కాదు. కోపం, భయం, ద్వేషం విషయంలో వారు ప్రతిసారీ మమ్మల్ని అధిగమిస్తారు, ఓడిస్తారు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. తమను తాము నిర్మించుకునే అవకాశం ఎక్కడ ఉందో ఆలోచించామని అన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

## మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

శ్రీకాకుళం**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు- నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని



గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు- చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

# చంద్రబాబు అప్పుడూ..ఇప్పుడూ విలనే

### అనవసరంగా హీరోగా చూపిస్తున్నారు

### ఏడాది పాలనలో ఒక్క హామీ నెరవేర్చలే

### మాజీమంత్రి అంబటి రాంబాంబు విమర్శలు

గుంటూరు,**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**చంద్రబాబు ఏడాది కాలం పాలనలో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని సీఎం చంద్రబాబు నాయుడపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన.. ఏమీ చేయకపోయినా చంద్రబాబును హీరోలా చూస్తున్నారు.. అసలు చంద్రబాబు హీరో కాదు.. విలన్.. గతంలోనూ విలన్ లాగే వ్యవహరించారని హాట్ కామెంట్లు చేశారు.. సోషల్ మీడియా సైకోల తోక కత్తిరిస్తానని అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టేవారి కోరలు పీకేస్తామన్నారు. పీడీ యాక్ట్ పెట్టి తాటతీస్తామన్నారు.. చంద్రబాబు అసభ్యకర మైన పోస్టులు పెట్టే వారిని ప్రోత్సహిస్తూనే ఉన్నారని.. కానీ, వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు.. జగన్ మోహన్ రెడ్డి ఆయన కుటు-ంబ సభ్యులపై చాలా దారుణమైన పోస్టులు... వ్యాఖ్యలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు అంబటి.. చేబ్రోలు కిరణ్ ను పెంచిపోషించింది చంద్రబాబు కాదా..? చేబ్రోలు కిరణ్ ఎంతో మందిపై చాలా దారుణంగా మాట్లాడాడు. చేబ్రోలు కిరణ్ ను అరెస్ట్ చేసి.. వదిలేశారు.. చేబ్రోలు కిరణ్ విడుదలైనంత తొందరగా సోషల్ మీడియా కేసులో అరెస్ట్ అయిన వారెవరూ విడుదల కాలేదు.. వైసీపీ నుంచి ఎవరు అరెస్ట్ అయినా



వారిని పిటిషన్ వేసి కస్టడీకి తీసుకుంటు-న్నారు.. కానీ, చేబ్రోలు కిరణ్ ను మాత్రం పోలీస్ కస్టడీకి తీసుకోలేదు అని ఫైర్ అయ్యారు.. చంద్రబాబు పెంచి పోషించాడు కాబట్టే చేబ్రోలు కిరణ్ కేసులో 24 గంటల్లో విచారణ పూర్తయిపోయింది.. చంద్రబాబు చేయించిన ఏ అరెస్ట్ లోనూ ఇంత త్వరగా విచారణ పూర్తికాలేదు.. చంద్రబాబు డైరెక్షన్ లో కొన్ని వందల మంది ఐ-టిడిపిలో పనిచేస్తున్నారు.. ఎవరిని ఎక్కువ బూతులు తిడితే వారిని అంత పోషిస్తామని చెబుతున్నారు.. చంద్రబాబు మాటలన్నీ దొంగమాటలు అని దుయ్యబట్టారు. స్వాతి రెడ్డి అనే సోషల్ మీడియా కార్యకర్త పేరు స్వాతి చౌదరి .. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేయించేది చంద్రబాబు, లోకేష్ అని ఆరోపించారు.. టిడిపిని మేం ప్రశ్నిస్తే వాళ్లకంటే ముందు సీమ రాజా అనేవాడు స్పందిస్తాడు. వైసీపీ కండువా వేసుకుని టీ-డీపీ తరపున మమ్మల్ని తిడతాడు. సీమరాజాపై ఒకసారి కేసుపెట్టా.. మళ్లీ పెడతా అని హెచ్చరించారు. కిరాక్ ఆర్పీ.. రోజూ జగన్ మోహన్ రెడ్డిని.. నన్ను.. రోజాను తిడతాడు.. చంద్రబాబుతో ఫోటోలు దిగుతాడు. వ్యక్తిత్వ హననం చేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టి విద్య అని విమర్శించారు.. ఎన్టీఆర్ తో మొదలుపెట్టి ఇప్పటికీ ఎదుటి వారి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూనే ఉన్నాడు.. వ్యక్తిత్వ హననం చేసి చంద్రబాబు పైశాచికానందం పొందుతున్నాడు. సోషల్ మీడియాలో వారిని పెంచి పోషించేది వారికి డబ్బులిచ్చేది చంద్రబాబే.. సోషల్ మీడియాలో పనిచేస్తే పేమెంట్ ఇస్తానని చెప్పింది చంద్రబాబు.. ఎవరు బాగా తిడితే వారికి ఎక్కువ పేమెంట్ ఇస్తామని సాక్షాత్తూ చంద్రబాబే చెప్పారని.. యూ ట్యూబ్ లలో సైతం ఎంతో దుర్మార్గంగా.. దారుణమైన పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మార్ఫింగ్ చేసిన పోస్టులు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు.. చేబ్రోలు కిరణ్ వంటి వారిని పెంచి ప్రోత్సహిస్తూ.. మహిళలను ఏదైనా అంటే సహించేది లేదని బిల్డప్ ఇస్తున్నారని మండిపడ్డారు అంబటి రాంబాబు.. చంద్రబాబుని మోసేది సీమరాజా, కిర్రాక్ ఆర్పీ వంటి వారే.. ఇంత నీచమైన స్థితికి టిడిపి దిగజారిపోవడం బాధాకరం.. ఐ-టిడిపి ద్వారా జరుగుతున్న నీచమైన ప్రచారాలకు చంద్రబాబు చెక్ పెట్టాలి.. ఏ ఒక్కరినీ వదలం అందరి పైనా కేసులు పెడతాం అని హెచ్చరించారు.. ఇక, అనిత పేరుకే హోంమంత్రి.. హోంశాఖ గురించి ఆమెకు తెలియదు... హోంశాఖను నడిపించేది లోకేష్ అని ఆరోపించారు.. మా ఫిర్యాదుల పై పోలీసులు కేసులు రిజిస్టర్ చేయకపోతే న్యాయపరంగా పోరాడుతాం అన్నారు.. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వికృతచేష్టల పై పోరాడుతామని ప్రకటించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

# ఆర్టీసీ డిపో మేనేజర్ ఇంట్లో దొంగతనం కేసులో

# నిందితులను పట్టుకొని మొత్తం సొత్తు స్వాధీనము

దొంగతనంకు వినియోగించిన రంపము, ఇనుప రాడ్లు, 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం.

తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనం చేసే విదానం పై యూ ట్యూబ్ లలో చూసి నేర్చుకున్నట్లు తెల్పిన నిందితులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 26)**
13.04.2025 తేదిన కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని సాయివైభవ్ నగర్ లో నివశిస్తున్న ఆర్టిసి డిపో - 1 మేనేజర్ సర్దార్ హుస్సేన్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో కర్నూలు పోలీసులు దొంగలను పట్టుకొని దొంగలించబడిన సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నారు.ఆర్టీసి డిపో -1 మేనేజర్ సర్దార్ హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదారాబాద్ కు ఒక ఫంక్షన్ నిమిత్తం వెళ్ళిన సందర్భం చూసుకొని షేక్షావలి (స్పైస్ డాభా లో పని చేసే యువకుడు), తనతో పాటు చట్టం తో విభేదించిన 5 మంది బాలురును జత చేసుకుని ఎలాగైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో యూట్యూబ్ లో వీడియోలు చూసి తాళంను విరగగొట్టుటకు వీలుగా ఒక నూనె ను. ఒక రంపమును, ఇనుపరాడ్డు ను సిద్ధం చేసుకుని 2 మోటారు సైకిళ్ళ మీద సాయి వైభవ్ నగర్ కు రాత్రి 1 గంటకు చేరుకున్నారు. చుట్టు ప్రక్కల ఎవరు గమనించడం లేదని తెలుసుకుని ప్రధాన ద్వారంలోని తాళం ను నూనె పోసి మరి శబ్దం రాకుండా విరగొట్టి ఇంట్లో కి ప్రవేశించి 20 లక్షల విలువైన సుమారు 27 తులాల బంగారం ఆబరణాలు మరియు 35 తులాల వెండి ఆభరణములు దొంగలించి మోటార్ సైకిళ్ళ పై పారి పోయి, దొంగలించిన సొత్తులను భాగాలు వేసుకుని ప%శీ%చుకున్నారు. మరుసటి దినం దొంగతనం జరిగిన విషయం తెలుసుకుని డిపో మేనేజర్ గారు 13.04.2025 తేదిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీ టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 147/2025 క్రింద కేసు నమోదు చేశారు. సాంకేతిక ఉపకరణాల సహాయంతో దర్యాప్తు చేపట్టాడు.
జిల్లా ఎసీ. విక్షాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ సబ్ డివిజన్ పోలీసులు ఈ కేసు ను చేదించేందుకు పోలీసు బృందాలు ఏర్పడి సవాలుగా తీసుకుని కేసును త్వరితగతిన నేర పరిశోధన చేపట్టారు.పూర్తి సమాచారం మేరకు కర్నూలుకు చెందిన మావలి మరియు అతనితో పాటు 5 గురు బాలురను-25.04.2025 వ తేదిన నంద్యాల చెక్ పోస్టు దగ్గర ఉన్ని కేంద్రీయ విద్యాలయం దగ్గర అదుపులోకి తీసుకుని వారిని సోదా చేయగా వారి వద్ద నుండి దొంగతనం చేసిన పోతు ను పూర్తి గా స్వాధీనం చేసుకో వడం జరిగింది. వారి వద్ద నుండి దొంగతనానికి వాడిన రంపం. రాడ్డు 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది
ఇందులో వారి గురించి పరిశీలించగా ఇద్దరు బాలురు ఇంతకు ముందే రెండు దొంగతనాల్లో పాల్గొన్నందుకు తెలిసింది ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరిగింది పై బాలురు అందరూ పాఠశాలకు వెళ్లకుండా డ్రాప్ అవుట్ అయి అల్లరి చిల్లరగా తిరుగుతూ జల్సా లకు అలవాటు పడినట్లు గుర్తించడం జరిగింది పైవారిని సంబంధిత న్యాయస్థానాల ముందు హాజరు పెట్టడం జరిగింది రికవరీ చేసిన సొమ్మును డిపో మేనేజర్ కు అందజేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ తెలియజేశారు ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి బాగా ప్రతిభ కనబరిచిన ఎస్ డి పి ఓ జె బాబు ప్రసాద్ కర్నూల్ 3 టౌన్ సిఐ పి శేషయ్య కానిస్టేబుల్ నాగ శేఖర్ చేన్నాన్న సుంకన్న రంగారావు ఎస్ నాగరాజు కిషోర్ నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడు బి నాగరాజు తిరుమలేష్ పరుశరాముడు వీరబాబు వీరికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పార్టీలు ఐపీఎస్ రివార్డులు అందజేశారు

# 28 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం.

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26 :- (రిపబ్లిక్ న్యూస్)**
28 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకుందాం- ..ఎస్ఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ప్రభుత్వ విద్యావ్యవస్థను పాటిస్తాపరచాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కర్నూలు జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత విద్యలో శాస్త్రీయత ఉండట్లేదని అందుకరణం చేత విద్యార్థులు ప్రపంచ్ఛనాన్ని అందిపుచుకోవటం లేదన్నారు. ముఖ్యంగా దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పాతపుస్తకాల్లో మతోన్మాద విధానాలను చొప్పించి సమాజంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కల్పితమైన అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను విధించటం వల్ల మతోన్మాదం పాఠశాల స్థాయి నుండే పేరిపోతుందన్నారు. ఈ మతోన్మాద విధానాలను వ్యతిరేకించకుండా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వీటిని సాగిస్తూ విద్యార్థుల మధ్య మతం కులం అంటూ చిచ్చులు పెట్టటం సరైన వైఖరి కాదు ఇప్పటికైన కూటమి ప్రభుత్వం హక్కులను కాలరాసే ప్రయత్నాలు మానుకొని శాస్త్రీయమైన నాణ్యమైన అందించాలని అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్యస్థాయి వరకు విద్యార్థులు అనేక సమస్యలు నెలకొన్నాయి. కబ్బటి ఇప్పటికైన శాఖ అధికారులు మంత్రి స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ జిల్లా సహాయ కార్యదర్శి సంయుక్త పాల్గొన్నారు.

# డా.. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ నియమితులైన

# పుల్లాల చంద్రశేఖర్ అభినందనలు తెలియజేసిన జిల్లా టీడీపీ నాయకులు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
డా.. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ దాన్సలర్ కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ పుల్లాల చంద్రశేఖర్ గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు సూచించడంతో చేయడంలో గవర్నర్ యస్. అబ్దుల్ నజీర్ ఆమోదం తెలియజేసిన సందర్భంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర, గొర్రెల మేకల పెంపకందార్ల సమాఖ్య మాజీ చైర్మన్ వై.నాగేశ్వరరారావు యాదవ్, రాష్ట్ర సూల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, కర్నూలు పార్లమెంట్ బీసి సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీ.సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కె.మహేష్ గౌడ్ గార్లు కర్నూలు ఉమ్మడి జిల్లా తెలుగుదేశంపార్టీ తరపున, చంద్రబాబునాయుడు ధన్యవాదములు మరియు పుల్లాల చంద్రశేఖర్ గారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు జిల్లా, కోడుమూరు మండలం, ప్యాలకుర్తి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గారు అంచెలంచెలుగా వైస్ వాన్సలర్ పదవిని అధిరోహించారని, రాయలసీమ ప్రాంతం నుంచి మొదటిసారిగా డాక్టర్ పి.చంద్రశేఖర్ గారు ఈ పదవిలో నియమితులు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. 2017-2019 వరరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పని చేసిన కాలంలో ఆసుపత్రి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. చంద్రశేఖర్ గారి కష్టాన్ని గుర్తించి గత వైసిపి ప్రభుత్వంలో తనకు మెడికల్ డైరెక్టర్ పదవి ఇచ్చిన సమయంలో అప్పటి ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చంద్రశేఖర్ యాదవ కులానికి చెందినవాడిగా గుర్తించి చంద్రశేఖర్ గారి జూనియర్ కు మెడికల్ డైరెక్టర్ పదవి ఇచ్చి వంద్రశేఖర్ గారికి తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. చంద్రశేఖర్ గారికి జరిగిన అన్యాయాన్ని నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకొని వెళ్ళి వారికి న్యాయం చేయాలని ఉమ్మడి జిల్లా నాయకులు కోరగా చంద్రశేఖర్ గారి పనితనాన్ని, వారి నీతి నిజాయితీని గుర్తించి వారిని వైస్ చాన్సలర్ స్థానానికి సిఫారసు చేయడం జరిగిందని అన్నారు. చంద్రశేఖర్ గారిని డా.. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ నియమించేందుకు సహకరించిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, శ్రీ పవన్ కళ్యాణ్ మరియు నారా లోకేష్ గారికి ఉమ్మడి కర్నూలు జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీయుతులు కె.చంద్రకాంత్, పేరపోగు రాజు మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కోసం ధర్నా




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**అధికారులుతన ట్రాక్టర్ ను విడిపించాలని ట్రాక్టర్ యజమాని గనుల మరియు భూగర్భ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేశాడు. ఇసుక ట్రాక్టర్ ను అధికారులు పట్టుకొని రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విడుదల చేయనందుకు తాను ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని అధికారులు స్పందించి వెంటనే తన ట్రైలర్ ను ఇప్పించాలని యాజమాని అస్లాం కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేలు ఉచితంగా ఇసుక తీసుకొని పోవచ్చని చెప్పారని అధికారులు మాత్రం తన ట్రాక్టర్ ను ఎందుకు సీజ్ చేశారో సమాధానం చెప్పాలని భాదితుడు డిమాండ్ చేశాడు. ఈకార్యక్రమంలో మీసాల సుమలత పాల్గొన్నారు.

# అవయవ దానం మానవతా కోణం తో చేసే ఒక గొప్ప పని

## అవయవ దానంతో మరో వ్యక్తికి పునర్జన్మను ఇవ్వోచ్చు

### అవయవదానానికి ముందుకు రావాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా












**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 26:(రిపబ్లిక్ న్యూస్)**
అవయవ దానం మానవతా కోణం తో చేసే ఒక గొప్ప పని అని, అవయవ దానంతో మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కిమ్స్ హాస్పిటల్ లో అవయవ దానం పై నిర్వహించిన అవగాహనా సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవయవ దానం కేవలం దానం కాదు, కొన్ని జీవితాల్లో వెలుగులు నింపే ఆచరణ అని తెలిపారు..అవయవాలను దానం చేయడం ద్వారా, అవసరమైన వారికి కొత్త జీవితం దొరుకుతుందని, చనిపోయిన తర్వాత కూడా బతికిఉండే అవకాశాన్ని కలిగిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు..కిమ్స్ హాస్పిటల్ లో ఇప్పటివరకు 50 కి పైగా కిడ్నీ మార్పిడులు చేయడం గొప్ప విషయమని అభినందించారు..శరీరంలో ఒక భాగాన్ని తీసివ్వడం చిన్న విషయం కాదు అన్నారు.. ప్రేమతో, మానవతా కోణంతో మాత్రమే అవయవదానం సాధ్యం అని కలెక్టర్ తెలిపారు..ఇదే విధంగా జీవన్ దాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవయవ దానాన్ని అమలు చేస్తున్నాయని, ఈ గొప్ప పనిని అందరూ ప్రోత్సహించి, ఆపదలో ఉన్నవారికి, అవసరమైన వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జీవన్ దాన్ ద్వారా లక్ష అవయవ దానాలను లక్ష్యంగా చేర్చుకోవడం జరిగిందన్నారు..అవయవదానాన్ని ప్రోత్సహించాలని, ఎన్జీవోలు తదితరులు అవయవ దాన ప్రక్రియ లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అవయవదానాలు డొనేట్ చేసిన కుటుంబ సభ్యులకు మొక్కలు అందచేసి కలెక్టర్ అభినందించారు.. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అవయవ దానం పై అవగాహన కలిగి ఉండాలి

### - లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్.



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)** అవయవ దానంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడానికి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్ జిల్లా మాజీ అడిషనల్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నేడు అవయవదానం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేకంగా బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అవయవదానం చేయడం ఎలా ,ఎలా నమోదు చేసుకోవాలి పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ కార్యదర్శి లయన్ టి. గోపీనాథ్, గౌరవాధ్యక్షులు లయన్ మహేంద్ర ,లయన్స్ సభ్యులు కేడీజే బాబు, లయన్ మంజునాథ్ ,ఉపాధ్యాయులు కేకే దామోదర్ రావు, కె . రాజగోపాల్ ,కే. శ్రీనివాసులు, యువతీ యువకులు పాల్గొన్నారుద

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాకినాడ జిల్లా ప్రతినిధి 27 ఏప్రిల్ రిపబ్లిక్ న్యూస్**



ఇళ్లలో దొంగతనాల సంఖ్య రోజుకి పెరుగుతుందని వేసకాలంలో ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఉద్యోగి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రోజురోజుకీ బంగారం ధర పెరగడంతో చైన్ స్నాచింగ్లు అధికమయ్యాయి అని అన్నారు. అదేవిధంగా వాహనాలను కూడా చెడు అలవాట్లు గురైన యువకులు దొంగిలిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల గృహాలపై దొంగలు కన్నేసి ఎవరైనా బయటికి వెళితే చాలు ఇల్లు దోచుకుంటున్నారని అన్నారు. నగదు, బంగారు వస్తువులను బ్యాంకుల్లో భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. రెండు మూడు రోజులకు మించి ఇతర ప్రాంతాలకు వెళితే కుటుంబాలు ముందుగానే పోలీస్ స్టేషన్ కు తెలియపరిస్తే ఆధునిక సాంకేతిక పరికరాలతో ఇంటికి రక్షణ కల్పిస్తారని అన్నారు. అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు అమర్చుకుంటే అక్కడ దొంగతనాలు నిరోధించవచ్చుని దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, శిరీష ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు కార్పొరేషన్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందాలన్న ప్రయత్నం చేస్తా

## కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పని చేయాలి... ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు కార్పొరేషన్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందాలన్న తన వంతు ప్రయత్నం చేస్తానని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సమావేశానికి మొదటి సారి వచ్చిన ఎం.పి కి మేయర్ రామయ్య, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబులు సన్మానించారు.. సమావేశంలో భాగంగా ఎం.పి మాట్లాడుతూ నగరంలో నీటి, పారుశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు.. అధికారులు , కార్పొరేటర్లు సమన్వయంతో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ నగరాన్ని అభివృద్ధి పరచాలన్నారు... ఇక కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి



సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్న ఆయన.. రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డ పేరు తీసుకురాకుండా సమావేశంలో కార్పొరేటర్లు చెప్పే ప్రతి సమస్యను అధికారులు మినిట్స్ బుక్కులో పొందపరుచుకొని వాటిని పరిష్కరించాలని కోరారు... ఈ కార్యక్రమంలో



కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, మేయర్ రామయ్య, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# మే డే విజయవంతం చేయాలని పిలుపు

## అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షులు జి బేబిరాణి....అంగన్వాడీ జిల్లా విస్తృత సమావేశము ...

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్.**

కాకినాడ సుందరయ్య భవన్ నందు డి పద్మావతి అధ్యక్షత న అంగన్వాడీ జిల్లా విస్తృత సమావేశము జరిగినది...ఈ సమావేశములో సంఘం గౌరవాధ్యక్షురాలు జి బేబిరాణి హాజరై మాట్లాడుతూ. అంగన్వాడీ లకు వేతనాలు పెంచకుండా పని భారం పెంచి. యాప్ లు తెచ్చి అనేక రకాలుగా మారుస్తూ అంగన్వాడీ లను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు అలాగే చనిపోయిన అంగన్వాడీ లకు మట్టి ఖర్చులు జి.ఓ ఇచ్చినప్పటికీ ఆ జి ఓ అమలు పరచడం లేదని కాకినాడ రూరల్ .జగ్గంపేట .శంఖవరం ప్రాజెక్ట్ లలో అంగన్వాడీ లు చనిపోయిన మట్టి ఖర్చులు ఇవ్వలేదని అన్నారు..మినీ సెంటర్స్ ని మెయిన్ సెంటర్స్ గా మారుస్తూ జి.ఓ ఇవ్వాలని మినిలకు వేసవి సెలవులు ఇవ్వాలని .గ్యాస్ హెల్పేర్స్ పెట్టుకుంటూ చాలా చోట్ల ఇబ్బందులు పడుతున్నారు అని గ్యాస్ భారం



ప్రభుత్వమే భరించాలని.కార్మిక దినోత్సవం మే డే విజయవంతం చేయాలని ఈ డిమాండ్స్ పరిష్కరించాలని మే 20 దేశవ్యాప్త సమ్మెకు వెళ్త మని అన్నారు. పెరుగుతున్న ధరల భారం కార్మికులు ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం స్పందచడం లేదని హక్కులు సాధన కొరకు పోరాటాలే మార్గమని మే డే లో అన్ని రంగాల కార్మికులను కలుపుకొని మే డే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పనిదినం కార్మికుల హక్కు అని ఈ హక్కుపై సైదాంతిక దాడి జరుగుతుంది ఇప్పటికే అనేక చోట్ల 10 గంటలు పని చేయించుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారని దీన్ని ఐక్యంగా ఎదుర్కోవాలి అని పిలుపు నిచ్చారు. ఈ సమావేశము లో అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి. కోశాధికారి ఎం. రమణమ్మ తుని ప్రాజెక్ట్ నాయకులు ధనలక్ష్మి.మేరీ సమాధానం .శంఖవరం బుల్లెమ్మ పెద్దాపురం దాడి బేబీ ,వి ఎస్తర్ రాణి. కాకినాడ అర్బన్ ఎం. కె జ్యోతి.కాకినాడ రూరల్ వీరవేణి. జగ్గంపేట. పద్మ తల్లారేవు కృష్ణవేణి ప్రత్తిపాడు. హేమలత. సత్య. పిఠాపురం తులసి..సెక్టార్ ల నుండి సెక్టార్ నాయకులు పాల్గొన్నారు......

# పేదల ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు చేపట్టాలి

## ఆ 9 ఇళ్లను కూల్చడం వెనుక మర్మం చెప్పాలని ధర్నా




**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్**

కాకినాడ జిల్లాలోని పెదపూడి మండలం దోమాడ గ్రామం చెరువుగట్టు ఎదురుగా ప్రభుత్వ భూమిలో నివాసులు ఏర్పాటు చేసుకొని గత 60 ఏళ్లుగా ఉంటున్న పేదల ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే ఆ ప్రభుత్వ భూములో 9 ఇళ్లకు చెందిన కుటుంబాల వారిని అత్యవసరంగా తొలగించడం వెనుక ఎవరు ప్రయోజనాలు దాగి ఉన్నాయో ఆ మర్మాన్ని బహిర్గతం చేయాలని మాల మహానాడు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తొమ్మిదిళ్లు కూల్చి వేతకు గురై నిరాశ్రయులైన కుటుంబంలకు చెందిన వారితో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ దోమాడ గ్రామంలో గత 60 ఏళ్లుగా అన్ని హక్కులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారిపై ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం మండల తహశీల్దార్, ఆర్అండ్బి జెఈ, దోమాడ గ్రామ కార్యదర్శి, పోలీసులు కలిసి బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. ఈ ఇండ్లకు వెనకాల వ్యవసాయ భూమిని తుమ్మల గోవిందరాజులు అనే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి లేఔట్ చేశారన్నారు. అతని కోసం ప్రభుత్వ వ్యవస్థ అంతా కలిసి ఈనెల 23వ తేదీన తెల్లవారుజామున వారిని బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. తక్షణమే అధికారులపై కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరిపించాలన్నారు. ఎస్సీ గృహాలను కూల్చివేసిన రియల్ ఎస్టేట్ గోల్డెన్ సిటీ వ్యాపారి గోవిందరాజులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం పత్రంను అందించారు. ఈ ధర్నాలో బాధితులతో పాటు నాయకులు జి ఆదినారాయణ, సిద్ధాంతుల కొండబాబు, టి చంగల్ రావు ఏనుగుపల్లి కృష్ణ, జె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శారీరకంగా... మానసికంగా పురోగాభివృద్ధి చెందడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది

## కాకినాడ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్

కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం గొల్లలమామిడాడ లోని డి ఆర్ కే రెడ్డి ఫిజికల్ ఎద్యు కేషన్ కళాశాల క్రీడా ప్రాంగణం లో జరిగిన ప్రాజెక్ట్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఇందులో భాగంగానే ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ ను క్రీడాకారులకు కేటాయించడం జరిగిందన్నారు... జిల్లా ప్రధాన కేంద్రమైన కాకినాడలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ప్రతిభగల ఎంతోమంది కోచ్ లు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవడం ద్వారా సమాజానికి ఉత్తమమైన వ్యాయామ ఉపాధ్యాయులను అందివ్వడానికి తమ వంతు సహకారం అందిస్తారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ... డి ఆర్కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఈ కళాశాల ద్వారా



ఎంతోమంది ప్రతిభగల వ్యాయామ ఉపాధ్యాయులు తమ శిక్షణను పూర్తి చేసుకొని, బయటకు వచ్చి ప్రస్తుతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల వ్యాప్తంగా వివిధ పాఠశాలలు,కళాశాలలో పనిచేస్తున్నారని,భవిష్యత్తులో కూడా ఈ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రానున్న డీఎస్సీ లో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా జిల్లాకు, తద్వారా కళాశాలకు మంచి పేరు తీసుకు రాగలరని ఆశాభవాన్ని బి.శ్రీనివాస్ కుమార్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన డి ఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఎద్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ సబెళ్ళ శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యతోపాటు వ్యాయామ విద్యకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందని ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం వ్యాయామ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం డీఎస్సీలో వ్యాయామ విద్యకు సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో 210 పిడి పోస్టులు... జోన్- 2 లో 26 పి ఈ టి పోస్టులు ప్రకటించడం జరిగిందని... ఇది ఎంతో శుభ సూచకమని డాక్టర్ సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి పేర్కొన్నారు.. ప్రాజెక్ట్ మీట్ సందర్భంగా వివిధ క్రీడాంశాలలో నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన విజేతలకు కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్ మెడల్స్ ను అందజేశారు... ప్రాజెక్ట్ మీ సందర్భంగా డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎద్యుకేషన్ విద్యార్థినీ.. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆవుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి... ఇంకా ఈ కార్యక్రమంలో డి.యల్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి, డి.సీతయ్యమ్మ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. త్రివేణి, ఇల్లపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస రెడ్డి, ప్రముఖ న్యాయవాది మండ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో జిల్లాలో టాపర్ గా నిలిచిన నారాయణ పాఠశాల

**ఎమ్మిగనూరు, ప్రతినిధి ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**




2024 25 10వ తరగతి పరీక్షల ఫలితాలలో ఎమ్మిగనూరు పట్టణంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అద్వితీయంగా 597/600 జిల్లాలోని టాపర్ గా నిలిచి నారాయణ పాఠశాల పేరును జిల్లా వ్యాప్తంగా మారు మోగింది రాష్ట్రవ్యాప్తంగా మారు మ్రోగించిన సుహేల్ సిద్ధిఖ్ ఈరోజు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా చే ప్రశంసా అందుకుంటున్న శుభ సందర్భంగా ఏజీఎం రమేష్ కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, ఏవో జాకీర్ హుస్సేన్,డీన్ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 26**

బదిలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదిలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కె.యస్ వ్యాస్ ఆడిటోరియంలో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు.పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు.మొత్తం 154 మందిలో 12 మంది ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 118 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తీ చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ



చేశారు.స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా డిపిఓఏఓ విజయ కుమార్ నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావల్లి, వేణుగోపాల్ రాజు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ప్రత్యేక తనిఖీలు.

## జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా తనిఖీలు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 26)**

జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో జిల్లా అంతటా ఏకకాలంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ప్రత్యేక తనిఖీలు.ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్ర ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని గౌరవ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ రోజు సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు ప్రత్యేక భద్రతా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా వ్యాప్తంగా దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలు తదితర ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.
సరిహద్దుల్లో, చెక్ పోస్టులలో ఆయా పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే తనిఖీలు చేపట్టారు. జిల్లా అంతటా ఏక కాలంలో తనిఖీలు కొనసాగించారు





# నగరాభివృద్ధే ప్రధాన అజెండా

**• వాడివేడిగా నగరపాలక సర్వసభ సమావేశం • రూ.7.22 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్**

**• సమస్యల పరిష్కారం కోసం సభ్యుల పట్టు • మూడు కూడళ్ళకు, రెండు ప్రాంతాలకు కొత్త పేర్లు**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్26( రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరాభివృద్ధే ప్రధాన అజెండగా నగరపాలక సర్వసభ్య సమావేశం జరిగింది. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాలులో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు బాబు సమావేశానికి హాజరయ్యారు.

ముందుగా జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ముష్కరుల దాడిలో మృతి చెందిన 28 మందికి, ఇటివల మృతి చెందిన 38వ వార్డు కార్పొరేటర్ గిప్సన్ ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు సభ సభ్యులంతా మౌనం పాటించారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి తొలిసారి వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకి వేదికపై సత్కరించారు. అనంతరం మొత్తం 26 తీర్మానాలపై పాలకవర్గ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. రూ.7.22 కోట్లతో రహదారులు, మురుగు కాలువలు, ఇతరత్రా అభివృద్ధి పచ్చజెండా ఊపారు. సమావేశం ప్రారంభించిన కాసేపటికి కాస్త గందరగోళం ఏర్పడడంతో, మేయర్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించే విధానంపై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో తాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్ శాఖ కొమ్మలను నరికేసి అలాగే వదిలేయడం వంటి సమస్యలపై వాడివేడిగా చర్చ సాగింది. అలాగే కార్పొరేటర్లు వారి వార్డుల్లోని సమస్యలను లేవనెత్తారు. వాటి పరిష్కారం కోసం డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను మినిట్స్ పెట్టి, వాటి పురోగతి స్థితిగతులను ఆయా సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. నగర పరిధిలో ఎక్కడికైనా నిమిషాల వ్యవధిలో వెళ్ళవచ్చని, అధికారులు సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో వెళ్లాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రతిపాదనను రూపొందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా పథకాల ద్వారా నిధులు వచ్చేందుకు అవకాశం ఉంటే, అధికారులు తన దృష్టికి తీసుకుని రావాలన్నారు.

ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో తాగునీటి సమస్య చాలా ఉందని, మెరుగుపరిచేందుకు అధికారులు వీలైనంత మేర చర్యలు తీసుకోవాలన్నారు. గోరుకల్లు నుండి కర్నూలుకు తాగునీరును తీసుకొచ్చి ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉన్నారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు తయారు చేయాలన్నారు. వీధి దీపాలు, మరుగుదొడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణంలో జాప్యం చేయొద్దని సూచించారు. హంద్రీ నదిపై పార్కులు, రహదారుల నిర్మాణం చేసేటప్పుడు న్యాయపరమైన చిక్కులు లేకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, పుష్కార్టులు లేక సంచుల్లో చేత సేకరించడం బాధాకరమన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అధికారులు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు.

కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని కోడుమూరు మూడు వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని, మామిదాలపాడులో రహదారులు, మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలన్నారు. కేసి కెనాల్‌లో మురుగునీరు ఎక్కువైందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బంజార కాలనీ ప్రభుత్వ స్థలంలో స్కూల్ నిర్మించాలన్నారు. ఎల్‌పేట, మాస మసీద్, స్టాంటన్‌పురం వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

సమావేశంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..

1. తాగునీటికి సంబంధించి 88.234 ఎంఎల్‌డిల నీటిని క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, ఫెర్రిక్ ఆలం సరఫరా, ప్రీ క్లోరినేషన్, పోస్ట్ క్లోరినేషన్ వంటివి చేయుటకు రూ.1.30 కోట్లు కేటాయింపు.
2. వీధి దీపాల నిర్వహణ కోసం 21 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు రూ.57 లక్షలు కేటాయింపు.
3. 17 వ వార్డు మారెమ్మ దేవాలయం వద్ద రూ.40 లక్షలతో మురుగు కాలువ సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమోదం.
4. 19 వార్డు సోమిశెట్టి నగర్ సరస్వతి నగర్, నాజర్ కాలనీ, లక్ష్మీ టౌన్‌షిప్, వెంకటాద్రి కాలనీ, మణికంఠ హోమ్స్, బృందావన్ కాలనీ, మారుతి నగర్, జ్యుడీషియల్ కాలనీ, ఎల్కురి స్టేట్ ప్రాంతాల్లో మేజర్ డిస్పోజల్ డ్రైన్ నిర్మించుటకు రూ.1.31 కోట్లు కేటాయింపు.
5. 45వ వార్డులో మురుగు కాలువల వెడల్పునకు రూ.16 లక్షలు కేటాయింపు.
6. 45వ వార్డు శ్రీనగర్ కాలనీ నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు.
7. 25వ వార్డు సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి దేవ నగర్ రైల్వే గేటు వరకు ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉందన్న, సిసి రహదారి నిర్మించుటకు రూ.80 లక్షలు మంజూరుకు ఆమోదం.
8. 29 వ వార్డు నందు వివిధ కాలనీలో మేజర్ డిస్పోజబుల్ డ్రైన్ నిర్మించుటకు రూ.1.52 కోట్లు కేటాయింపు.
9. 35 వ వార్డు భగవాన్ నగర్ గని గుంతల ప్రాంతంలో మురుగు కాలువల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు.
10. 39 వార్డు బంజారా కాలనీ (చింత చెట్టు మసీదు వెనుక) నందు మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.
11. 40 వార్డు నందు కేశవరెడ్డి స్కూల్ వెనుక మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు కేటాయింపు.
12. 41వ వార్డు నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ. 15 లక్షలు కేటాయింపు.
13. బెకారి కట్ట, గరీబ్‌నగర్ ప్రాంతాల పేర్లు న్యూనత భావం స్ఫూర్తిస్తున్నందువలన బేకారికట్ట ప్రాంతాన్ని జనం అబ్దుల్ సలాం ఖాన్ సాహెబ్ నగర్‌గా, కరీంనగర్ ప్రాంతాన్ని డాక్టర్ కేఎం ఇస్మాయిల్ హుస్సేన్ నగర్‌గా పేర్లు మారుస్తూ తీర్మానించారు.
14. 120 మైక్రోన్ల మందం కంటే తక్కువ గల ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు, బాటిల్స్, బెలూన్స్ స్టిక్స్, క్యాండీ స్టిక్స్ వంటి వస్తువులను నిషేధించి, పట్టుపడితే వీధి వ్యాపారులకు మొదటిసారి రూ.2500, రెండోసారి 5,000, సంస్థలు, వాణిజ్య సముదాయాలు అయితే మొదటిసారి రూ.20,000/- రెండోసారి రూ.40,000 వేల జరిమానాతో పాటు ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం, రద్దు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
15. 15వ వార్డు బుధవారపేట నందు మోడరన్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు రూ.50 లక్షలు కేటాయించారు.
16. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు కల్లూరు మండలం సర్వేనెంబర్ 680, ఎల్ పి నెంబర్ 531/82 నందు 1.41 సెంట్ల భూమిని వినోదబరితమైన స్థలము నుండి నివాసయోగ్యమైన స్థలముగా మార్చుటకు తదుపరి చర్యల కోసం కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి లేక పంపుటకు తీర్మానించారు.
17. శ్రీరామ టాకీస్ వద్దనున్న సర్కిల్ పేరును శ్రీ బసవ సర్కిల్‌గా నామకరణం చేయుటకు తీర్మానించారు.
18. బుధవార పేట మెడికల్ కాలేజీ సమీపంలో మలుపును 120 అడుగులుగా విస్తరించినందుకు, షాపులు కోల్పోయే బాధితులకు ప్రత్యామ్నాయంగా, వెంకటరమణ కాలనీలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు నామమాత్రపు అద్దెపై ఏడు షాపులు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.
19. 20, 21 వ వార్డుల నందు శ్రీలక్ష్మి నగర్ నందు సిసి డ్రెయిన్, కల్వర్టు నిర్మాణానికి రూ.32.00 లక్షలు కేటాయింపు.
20. ఔట్ సోర్సింగ్ వర్కర్‌గా పని చేస్తూ చనిపోయిన జి.భవాని, అలాగే అనారోగ్య కారణాలతో పనిచేయలేకున్న మైతపు లక్ష్మీదేవి, సి.విజయలక్ష్మిల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించుటకు ఆమోదించారు.
21. 46వ వార్డు నరసింహ రెడ్డి నగర్ నందు రైల్వే అండ గ్రౌండ్ బ్రిడ్జి నుండి మన్నా చర్చి వరకు రహదారి తక్కువఎక్కువలను సరి చేయడానికి రూ.25.50 లక్షలు మంజూరు.
22. ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచనల మేరకు ఆనంద్ టాకీస్ దగ్గర కిసాన్ ఘాట్ నకు పోవు రోడ్డు సర్కిల్ నకు శ్రీ కనకదాసు సర్కిల్ గా నామకరణం చేశారు.
23. కర్నూలు మారట సేవ సంఘం విజ్ఞప్తి మేరకు ఆదోని - ఉల్చాల వై.జంక్షన్ కూడలికి శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్‌గా నామకరణం చేశారు.
24. 8వ వార్డు పెద్దపడకన నందు కమ్యూనిటి హాల్ నిర్మాణమునకు రూ.70.00 లక్షలు కేటాయింపు.
25. లక్ష్మీపురం గ్రామా సర్వే నెం.143(%ూ), 118ూా(ూ), 118/జ(ూ%) మరియు 116/%ూా(ూ%) నందు మాస్టర్ ప్లానులో ప్రతిపాదించిన 100 అడుగుల వెడల్పు రోడ్డును రద్దు పరచి ప్రత్యామ్నాయంగా లక్ష్మి పురం సర్వే నెం.117%ూా% నుండి 126 నందు 100 అడుగుల వెడల్పుగా గల రోడ్డును 200 అడుగుల ఔటర్ రింగ్ రోడ్డునకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినందుకు ఆమోదం తెలిపారు.







# సిద్దేశ్వరం ప్రజా బహిరంగసభను విజయవంతం చేయండి

## రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):**

సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని మే 31 న జరిగే బహిరంగసభ విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి కార్యక్రమం విజయవంతం కోసం చేపట్టిన ప్రచార కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆయన బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో లాయర్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఇంటింటికి స్టిక్కర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఏపీ అంటే అమరావతి, పోలవరమే కాదనీ ఏపీ అంటే అందరి ఆంధ్ర ప్రదేశ్ అని స్పష్టం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగు సాగునీటికే ఉపయోగించాలనీ విన్నవించారు. కృష్ణా జలాల పంపిణీలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువత భవితకు విద్యాలయాలు, పరిశ్రమలు, అమరావతి ఫ్రీజోన్ చేయాలన్నారు. సీమ సమాజ ఆరోగ్యానికి జాతీయస్థాయి వైద్యాలయాలు ఎయిమ్స్ తరహా వైద్య విద్యాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరునగరి, వెలుగొండ ప్రాజెక్టులు మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలనీ కోరారు. రూ 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టు స్థరీకరణ చేయాలన్నారు. అలగనూరు, గోరుకల్లు రిజర్వాయర్ల మరమత్తులు మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవడం కాకుండా పంట కాలువల ద్వారా ఖచ్చితంగా సాగునీరు అందించే చర్యలు చేపట్టాలన్నారు. గుండ్రేవుల, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు ప్లంజ్ పూల్ మరమ్మత్తులు, పూడిక నివారించి శ్రీశైలం రిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికై మే 31 న జరిగే సిద్దేశ్వర ప్రజా బహిరంగసభకు ప్రతి గడప నుంచి జనం కదలి వచ్చి విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి స్టిక్కర్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బొజ్జ దశరథ రామిరెడ్డి

# వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

## లిక్కర్, దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల



పాలకొల్లు,**ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్ట్రిబ్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ- మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు

## హత్య అని తాము నమ్మతున్నాం రీపోస్ట్ మార్టమ్ కోసం పిల్ దాఖలు: హర్షకుమార్



రాజమండ్రి,**ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఇంకా అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి.. అది రోడ్డు ప్రమాదంగా తేల్చిన పోలీసులు.. దానికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా బయటపెట్టారు.. అయితే, పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అనడానికి అనుమానాలు ఉన్నాయని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు .. అసలు మృతదేహాన్ని ఘటనా స్థలం వద్దకు వెనుక నుంచి తీసుకువచ్చినట్లుగా నాకు అనుమానం ఉందన్నారు. రీపోస్ట్ మార్టం కోసం హైకోర్టులో పిల్ వేశానని హర్ష కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నేను వేసిన పిల్ కు సహకరించాలని రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్ష కుమార్ కోరారు. మరోవైపు, సీబీఐ విచారణ చేసినా పాస్టర్ ప్రవీణ్ కేసులో న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు హర్షకుమార్.. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు, విశాఖ పోర్టులో డ్రగ్స్ కేసులను సీబీఐ ఏమీ తేల్చలేదని గుర్తు చేశారు. అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తున్నానని అన్నారు. వచ్చే నెల 24న పాస్టర్ ప్రవీణ్ ఘటనా స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు- హర్ష కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించ వద్దని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు కేఏ పాల్ ను ఆహ్వానిస్తానని అన్నారు.. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని నమ్మేవాళ్లు వచ్చేనెల 24న బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కాశ్మీర్‌లో శాంతి జీర్ణించుకోలేని పాక్

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాఖపట్టణం,**ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేవారు.. పహల్గామ్‌లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుందని అగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులుకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు..

# ఆత్మరక్షణలో పాక్ నేతలు

## సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల -తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లమాబాద్, ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):**

పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాల్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదిలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.





## బిఆర్ఎస్ నాయకుడి తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్ )**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెవుల రవిందర్ తండ్రి చెవుల రాజలింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న ధర్మపురి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం మృతుని కుమారుడు బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతిని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడి ని ఖండిస్తూ ధర్మారం మండల కేంద్రంలో సంపూర్ణంగా బంద్

### పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం

### పత్తిపాక లో యువకులు కొవ్వత్తులతో నివాళులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
**ధర్మారం ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్)**



పహల్గాంలో పర్యాటకులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అమానుషంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో హిందూ ఐక్య సంఘాల అఖిల పక్షాల ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించగా సంపూర్ణంగా వ్యాపారస్తులు, ప్రజలు పాటించారు. అనంతరం పాకిస్తాన్ దిష్టి బొమ్మను దహనం చేశారు పత్తిపాక గ్రామ యువత ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం లొ జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ మరణించిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అనంతరం కొవ్వొత్తులతో రెండు నిమిషాల మౌనం పాటించి మరణించిన అమరులకు సంతాపం ప్రకటించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ భారత్ లో ఎక్కడ దాడి జరిగిన అందులో పాకిస్థాన్ మూలాలు ఉంటున్నాయని పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదం పై పోరుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.పహాల్గం లో జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని అన్నారు. భారత దేశం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్థాన్ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక గ్రామ యువత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హైదరాబాద్,**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్) :**
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

------------

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

### నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

హైదరాబాద్,**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్) :**
: తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# పేదల భూములకు రక్షణ కవచం భూభారతి చట్టం

### - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ - లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్ఓఆర్ 2025 చట్టం పేద ప్రజలకు, వారి భూ రక్షణకు కవచం లాంటిదని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన అర్ఓఅర్ చట్టం 2025 భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పాల్గొన్న సంజయ్ కుమార్ మాట్లాడుతూ భూవివాద సమస్యలకు శాశ్వత పరిష్కారం మార్గం చూపే విధంగా, ప్రభుత్వం భూభారతి ని ప్రవేశపెట్టిందని, భూభారతి ద్వారా తమ భూముల విషయంలో గతంలో జరిగిన తప్పిదాలను సరి చేసుకోవాలని సూచించారు.అనంతరం జగిత్యాల పట్టణం, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 93 మంది లబ్ది దారులకు సీఎం సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన 26 లక్షల50వేల రూపాయల విలువగల చెక్కులను, 87 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 87 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ లు శ్రీనివాస్, రామ్మోహన్, ఆయా శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతలను పరిరక్షనే మాబ్ ఆపరేషన్ డ్రిల్ లక్ష్యం

### - పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ - సింగరేణి స్టేడియంలో మాబ్ ఆపరేషన్ డ్రిల్





**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 26( రిపబ్లిక్ న్యూస్)**
అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బి న్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల ను పరిరక్షించడమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ లక్ష్యమని పెద్దపల్లి డి సి పి కర్ణాకర్ పేర్కొన్నారు. పోలీసులు ఏ విధంగా స్పందించాలి అనే విషయం పై అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా మాబ్ ఆపరేషన్ ఉపయోగ పడుతుందన్నారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబరి కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండం సర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న



సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ వివరించారు.మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారనే విషయం పై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు.మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం జరుగుతుందన్నారు.ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం,జరుగుతుందన్నారు. ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జి చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సి ఇ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఏన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ..

## మూడేళ్లలోనే కట్టారు...మూడేళ్లలోనే కూలిపోయింది

## కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి

హైదరాబాద్,**ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్) :**
ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే





చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. ‘తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు నామినేట్ అయిన కిరణ్ అబ్బవరం సినిమా




నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'క', దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు నామినేట్ అయింది. ఉత్తమ చిత్రం విభాగంలో ఈ చిత్రం నామినేట్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నెలాఖరున ఢిల్లీలో జరగనున్న వేడుకల్లో విజేతలకు పురస్కారాలను అందజేయనున్నారు.గత ఏడాది అక్టోబర్ 31న విడుదలైన 'క' చిత్రం, చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. సుజీత్, సందీప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయన్ సారిక కథానాయికగా నటించారు. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రాన్ని చింతా గోపాలకృష్ణ నిర్మించారు. ఈ చిత్రం, కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది



### వైష్ణవి చైతన్య న్యూ ట్రెండ్..

## స్లిమ్ అండ్ స్టైలిష్!

యూట్యూబ్ వెబ్ సిరీస్‌ల నుంచి సినీ ఇండస్ట్రీ వరకు వైష్ణవి చైతన్య తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తొలి దశలో చిన్న పాత్రలతో ప్రయాణం మొదలుపెట్టిన ఈ బ్యూటీ, "బేబి" సినిమా సక్సెస్‌తో యువతలో క్రేజ్ ను సంపాదించుకుంది. చిన్న వయసులోనే మంచి నటనతో పాటు స్టైలిష్ ప్రెజెన్స్ చూపిస్తూ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇటీవల వైష్ణవి తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. బ్రౌన్ కలర్ ఫిటెడ్ గౌన్ ధరించిన ఆమె లుక్ ఫ్యాన్స్ ను కట్టిపడేసింది. సింపుల్ అయినా కూడా క్లాస్ టచ్ ఉన్న ఈ డ్రెస్‌తో వైష్ణవి అందాన్ని మరింత హైలైట్ చేసింది. పొడవైన జుట్టుతో స్టైలిష్ హేయర్ డిజైన్, మేకప్ లుక్ ఈ ఫోటోలకు స్పెషల్ టచ్ ఇచ్చాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ ఫోటోల్లో వైష్ణవి క్యాజువల్ పోస్టులే కాకుండా తనలో ఉన్న కాన్ఫిడెన్స్ ను కూడా చూపించింది. సాధారణమైన స్టూడియో బ్యాక్‌డ్రాప్ లో షూట్ చేసినా, లైట్ మరియు షేడో ప్లే వలన ఫోటోలకు కొత్త లుక్ వచ్చింది. ఆమె పోజింగ్ స్టైల్ చూసి ఫ్యాన్స్ "నెక్స్ట్ లెవెల్ స్టార్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైష్ణవి కెరీర్ పరంగా కూడా నెక్స్ట్ స్టేజ్ కి వెళ్లే ప్రయత్నాలు చేస్తోంది. కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ అవకాశాలు వరుసగా వస్తున్నాయి. ఆమె కెరీర్ లో "బేబి" తర్వాత భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గ్లామర్ మిక్స్ చేసిన క్యారెక్టర్‌లకు కూడా సిద్ధమవుతూ, ఓల్డ్ స్కూల్ నుండి మోడర్న్ స్టైల్ లోకి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక ఈ తాజా ఫోటోషూట్ చూస్తే, వైష్ణవి నటన మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన స్టైల్ సెట్ చేసుకుంటోంది అనిపిస్తోంది.





## యానిమల్ బ్యూటీ అప్పుడే బోర్ కొట్టేసిందా..?

ఏడెనిమిది ఏళ్ల క్రితం మామ్, పోస్టర్ బోయ్స్ సినిమాలతో తెరంగేట్రం చేసింది బాలీవుడ్ భామ త్రిప్తి డిమ్రి. కెరీర్ లో తనకు వచ్చిన అవకాశాలు చేస్తూ వచ్చింది. ఐతే ఎప్పుడైతే యానిమల్ సినిమా వచ్చిందో ఆ సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. అంతకుముందు త్రిప్తిని గుర్తు పట్టని వారు కూడా త్రిప్తి కనిపిస్తే చాలు ఫోటోల కోసం ఎగబడుతున్నారు. యానిమల్ సినిమా ఇచ్చిన ఐడెంటిటీ అంతా ఇంతా కాదు అంటూ త్రిప్తి చాలా ఇంటర్వ్యూస్ లో చెప్పుకొచ్చింది. యానిమల్ క్రేజ్ తో త్రిప్తికి బాలీవుడ్ లో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయి. ఈ రెడేళ్లలో అమ్మడు హిందీలో నాలుగైదు సినిమాలు చేసింది. యానిమల్ సినిమాలో జోయా పాత్రలో త్రిప్తి ఆడియన్స్ ని మంత్రి ముగ్ధుల్ని చేసింది. ఆ క్రేజ్ తో కొన్నేళ్ల పాటు బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుందని అనుకున్నారు కానీ మూడు నాలుగు సినిమాలకే అమ్మడి పని అయిపోయింది. లాస్ట్ ఇయర్ త్రిప్తి బ్యాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో, భూమ్ భూలియా 3 సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో కూడా త్రిప్తి గ్లామర్ ట్రీట్ తో అదరగొట్టింది. కానీ యానిమల్ లో వచ్చిన క్రేజ్ మాత్రం రాబట్టలేకపోయింది. ప్రస్తుతం అమ్మడు ధడక్ 2 తో పాటు మరో సినిమా చేస్తుంది. ఈ సినిమాల మీదే తన హోప్స్ అన్నీ పెట్టుకుంది త్రిప్తి డిమ్రి. యానిమల్ టైం లో సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి త్రిప్తికి ఆఫర్లు రావడం ఖాయమని అనుకున్నారు. ఒకటి రెండు సినిమాల్లో హీరోయిన్ గా డిస్కషన్స్ కూడా జరిగాయని టాక్. ఐతే త్రిప్తి తెలుగు ఎంట్రీ ఇవ్వకముందే మళ్లీ కెరీర్

## 'మయసభ' వార్తల్లో నిజం లేదు

### : నాగ చైతన్య టీమ్



అక్కినేని నాగ చైతన్య, విలక్షణ దర్శకుడు దేవ కట్టా కాంబినేషన్‌లో 'మయసభ' అనే పొలిటికల్ డ్రామా తెరకెక్కనుందని, అందులో చైతన్య నటించనున్నారని గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆయన బృందం స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, సదరు ప్రాజెక్టుతో నాగ చైతన్యకు ఎలాంటి సంబంధం లేదని ఆయన టీమ్ తేల్చి చెప్పింది. ప్రస్తుతం నాగ చైతన్య తన పూర్తి దృష్టిని '%చీజ%24' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రంపైనే కేంద్రీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభిమానులు, మీడియా మిత్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. చిత్రానికి కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. 'విరూపాక్ష'తో మంచి విజయాన్ని అందుకున్న దండు, ఈ చిత్రాన్ని ఒక భారీ మిస్టికల్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన సినిమా కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తించింది. పురాణాల ఛాయలతో కూడిన సాహసోపేతమైన పాత్రలో చైతన్య కనిపించనున్నట్లు పోస్టర్ సూచిస్తోంది.

ఈ చిత్రానికి 'కాంతార', 'విరూపాక్ష' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'లాపతా లేడీస్' చిత్రంతో గుర్తింపు పొందిన యువ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ఇందులో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టుతో నాగ చైతన్య సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## యంగ్ హీరోకు మెగా ఛాన్స్?



టాలీవుడ్‌లో ఇప్పుడు అందరి చూపులు మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమాపై ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవిని ఢీకొనే విలన్ పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశాడట అనిల్ రావిపూడి. దీంతో ఈ పాత్రలో నటించేందుకు యంగ్ హీరో కార్తికేయ అయితే బాగుంటుందని చిత్ర యూనిట్ భావిస్తోందట. గతంలోనూ ఒకటి, రెండు చిత్రాల్లో విలన్‌గా తన సత్తా చాటాడు ఈ యంగ్ హీరో. దీంతో ఇప్పుడు ఈ హీరోకు మెగా ఛాన్స్ దక్కే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు చిత్ర వర్గాల టాక్. ఇక ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ప్రొడ్యూస్ చేయనున్నారు.



## నాని కోసం మరోసారి సింగర్‌గా మారిన అనిరుధ్

%నాని హీరోగా.. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ సినిమా 'హిట్-3'. ఈ సినిమాలో కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో మునుపెన్నడూ లేని విధంగా పూర్తి వాయిలెంట్ పోలీస్ పాత్రలో నాని కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా నుంచి 'తను' అనే పాటని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పాటకి మిక్కీ జె మేయర్ సంగీతం అందించగా.. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పాడటం విశేషం.గతంలో నాని నటించిన 'గ్యాంగ్ లీడర్', 'జెర్సీ' సినిమాలకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా పని చేశారు. త్వరలో విడుదల కానున్న నాని మరో సినిమా 'ప్యారడైజ్'కి కూడా ఇతనే సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ పాట పాడటానికి అనిరుధ్ ఒక రూపాయి కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదని టాక్ వినిపిస్తోంది. నానితో ఉన్న బాండింగ్ వల్లే అనిరుధ్ పాట పాడటానికి డబ్బులు తీసుకోలేదట. ఇక వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమా మే 1వ తేదీన విడదల కానుంది.

## విజయ్ దేవరకొండ నుంచి అల్లు అర్జున్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్..

### 'స్వీట్ బ్రదర్' అంటూ స్పందించిన బన్నీ




పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ కలిగిన టాలీవుడ్ స్టార్ హీరోలు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ. ఈ ఇద్దరూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు తమ అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా ఈ ఇద్దరు స్టార్లు మరోసారి వార్తల్లో నిలిచారు. విజయ్ దేవరకొండ ఇటీవల హైదరాబాద్‌లో తన బ్రాండ్ అయిన 'రౌడీ' స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్‌కు చెందిన ప్రత్యేకమైన డ్రెస్సులు, అలాగే ఆయన పిల్లల కోసం మినీ బర్గర్లను గిఫ్ట్‌గా పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. "మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్" అంటూ స్పందించారు.కాగా, బన్నీకి రౌడీబాయ్ గిఫ్ట్ పంపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 'పుష్ప 2' విడుదల సందర్భంగా కూడా 'పుష్ప' పేరుతో ప్రత్యేకమైన టీషర్టులను ఐకాన్‌స్టార్‌కు గిఫ్ట్‌గా పంపిన విషయం తెలిసిందే. వాటిని స్వీకరించిన బన్నీ అప్పట్లో కూడా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... "నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు" అని పోస్ట్ చేశారు. దీనికి విజయ్ కూడా "లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయి" అని ప్రేమపూర్వకంగా స్పందించారు.

ఇక, ఈ ఇద్దరు స్టార్లు తమతమ భారీ ప్రాజెక్టులతో ప్రస్తుతం బిజీగా ఉన్న విషయం తెలిసిందే.

# శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసుల అండ

**భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్, చెరువుకట్ట ప్రాంతాలలో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేస్తున్న పోలీసులు

**జిల్లాలోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీస్ జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు**

**నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కోసమే తనిఖీలు**





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నంద్యాల జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షణ కొరకు, నేరాలను నియంత్రించుటకు, ప్రజలకు పోలీసులు రక్షణగా ఉన్నారనే భరోసా కల్పించేందుకు విస్తృత తనిఖీలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ఆయా పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్యమైన కూడళ్ళు, జిల్లాలోని నేషనల్ హైవేస్, బోర్డర్ చెక్పోస్టులు, లాడ్జిలు, అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా పోలీస్ జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో రైల్వే స్టేషన్ బస్టాండ్లలో నిషేధిత వస్తువులు గంజాయి, అక్రమమద్యం, పేలుడు పదార్థాలు మొదలగు వాటిని అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేయడం జరుగుతుంది.

# కంచి పీఠం 71వ పీఠాధిపతిగా ఏపీకి చెందిన గణేశ్ శర్మ

**కంచిఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్) :**



ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరంకు చెందిన రుగ్వేద పండితుడికి అరుదైన గౌరవం లభించింది. తమిళనాడులోని ప్రసిద్ధ కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా అన్నవరంకు చెందిన గణేశ్ శర్మ ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం అధికారిక ప్రకటన వెలువడింది.ప్రస్తుత పీఠాధిపతి శ్రీశంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి ఆయనను ఎంపిక చేసినట్లు సంస్థానానికి చెందిన చల్లా విశ్వనాథశాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. విజయేంద్ర సరస్వతి ఈ నెల 30న కాంచీపురం కామాక్షి ఆలయంలో ఆయనకు సన్యాస దీక్షను ప్రసాదిస్తారని విశ్వనాథశాస్త్రి పేర్కొన్నారు.అన్నవరంకు చెందిన దుడ్డు ధన్వంతరి, మంగాదేవి దంపతుల పెద్ద కుమారుడైన సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ 1998లో జన్మించారు. 2006లో వేద అధ్యయన దీక్షను స్వీకరించిన గణేశ్ శర్మ ద్వారకా తిరుమల ఆలయంలో వేద విద్యను అభ్యసించారు.యజుర్వేదం, సామవేదం, షడంగాలు, దశోపనిషత్తులు అభ్యసించిన ఘనాపాటి గణేశ్ శర్మ కొన్నేళ్లుగా కంచి పీఠంలో శాస్త్ర అధ్యయనం చేస్తున్నారు. గణేశ్ శర్మకు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల అన్నవరం క్షేత్రంలోని వ్రత పురోహితులు, అర్చకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 26, రిపబ్లిక్ న్యూస్ :-** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేదిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై స్త్రీ శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించకుండా నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో 33 ఫిర్యాదులు నమోదు అయ్యాయని వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ కోసం డిఓ లేఖను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా పరీక్షలు చేసిన వైద్యులుకు మొదటి సారి తప్పుకు 10 వేలు జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష, రెండవ సారి తప్పు చేస్తే 50వేలు, 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. మూడవ సారి అదే తప్పు చేస్తే వైద్యుల పేర్లు కౌన్సిల్ నుండి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించే వారికీ 3 సంవత్సరాల జైలు మరియు 50 వేలు జరిమానా, రెండవ ధపాకు 5 సంవత్సరాలు జైలు మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుననే అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, సిఐ సూర్య మౌళి, మదర్ సొసైటీ ఎన్జీవో రామారావు, ఇంచార్జ్ డిసిహెచ్ఎస్ డా. ఓ. లలిత, ఎన్టీఆర్ వేద సేవ కోఆర్డినేటర్ డా. రూపేంద్ర నాథ్ రెడ్డి, ఇంచార్జ్ డెమో కె రవీంద్ర నాయక్, జిల్లా మానిటరింగ్ అధికారి సుమలత, వంశీ పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటకరంగ అభివృద్ధికి నివేదికలు ఇవ్వండి.

**-శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 26, రిపబ్లిక్ న్యూస్ :-** శ్రీశైల మహా క్షేత్రాన్ని, క్షేత్ర పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని అందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శ్రీశైలం క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఆర్ఓ రాము నాయక్, డీఎఫ్ఓ సాయిబాబా, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివిఎం లక్ష్మీనారాయణ సంబధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ శ్రీశైల దివ్య క్షేత్రంతోపాటు చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా, అహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఇందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం మూడు రోజులపాటు శ్రీశైలం ప్రాంతంలోనే ఉండి పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రకృతి అందాలను దర్శించేందుకు వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి, క్యూలైన్స్, రవాణా, పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలు తదితర 9 రకాల కాన్సెప్ట్ లతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే సున్నిపెంట ప్రాంతంలో గుర్తించిన 178 ఎకరాల రెవెన్యూ భూముల్లో 50 ఎకరాలు పర్యాటక శాఖకు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇరిగేషన్ కు సంబంధించిన 1468.52 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో 719 ఎకరాలు వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**- 23 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత శిక్షణ శిబిరాలులి**

**- మే 1వ తేదీ నుండి 31 వరకు.**

**-మే 31వ తేదీ శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలులి**




కళారాధన వేసవి శిక్షణ శిబిరాల వివరాలు తెలియ జేస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ఏప్రిల్ 26 (రిపబ్లిక్ న్యూస్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు "కళా సాధన -20 25"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది.ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం ,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది.మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు.

కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవి కృష్ణ ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.

యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు:8309735050,9959307424 సంప్రదించవలెను

# గడచిన 48 గంటల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 59 మందిపై,

# బహిరంగంగా మద్యం సేవించిన 198 మందిపై కేసులు నమోదు

**కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రాత్రిపహారాలు.. అనుమానితుల వేలిముద్రాలను పరిశీలిస్తున్న పోలీసులు, సీసీఎస్ టీమ్ బృందాలు**

**శాంతిభద్రతల నియంత్రణ ,సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమాల నిర్వహణ**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం, మద్యం, ఇసుక, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిన్న , నేడు పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. నైట్ బీట్లలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై, అనుమానితులపై, రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ/ జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. జిల్లాలో శాంతిభద్రతల నియంత్రణ, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిధ పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు, పట్టణాలలో పోలీసు అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓటీపి,బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 48 గంటల్లో డ్రైవింగ్ మోటారు వాహనచట్టాన్ని ఉల్లంఘించి వాహనాలు నడిపే 647 మందిని గుర్తించి 3,08,725/-రూపాయలను జరిమాన విధించడం జరిగింది. అదేవిదంగా 139 మంది నుండి 65,090/- రూపాయలను జరిమానను రికవరీ చెయ్యడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడిపే 59 మందిని గుర్తించి కేసులు నమోదు చెయ్యడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా చట్ట విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ 198 కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రజల జీవితాలను నాశనం చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా ,జూదం మొదలగు వాటి నియంత్రణకు నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగింది .ఈ సంధర్బంగా పాములపాడు పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 07 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 3890/-రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com